# Second India-EU Maritime Security Dialogue

February 01, 2022

# భారత్-ఈయూ రెండవ సముద్ర భద్రతా చర్చలు

ఫిబ్రవరి 01, 2022

భారత్ మరియు యూరోపియన్ యూనియన్ (ఈయూ) తమ రెండవ సముద్ర (మారిటైమ్) భద్రతా చర్చలను 2022 ఫిబ్రవరి 1న వర్చువల్ విధానంలో జరిపాయి. ఈ సంప్రదింపుల్లో మారిటైమ్ భద్రతా వాతావరణం, ఇండో-పసిఫిక్ మరియు భారత్ యొక్క ఇండో-పసిఫిక్ మహాసముద్ర చొరవ విషయంలో సహకారం కోసం ఈయూ వ్యూహం, భారత్-ఈయూ మారిటైమ్ సహకారం, అలాగే అంతర్జాతీయ మరిటైమ్ సమస్యల పరిష్కారానికి ప్రాంతీయ చొరవలకు అనుగుణంగా విధానపరమైన పరిణామాల గురించి చర్చించారు.

2021 జూన్‌లో గల్ఫ్ ఆఫ్ అడెన్‌లో విజయవంతంగా నిర్వహించిన తమ సంయుక్త నావికా (నేవల్) విన్యాసాల తర్వాత,  సముద్ర రంగంలో అవగాహన, సామర్థ్య నిర్మాణం మరియు సంయుక్త నావికా కార్యకలాపాల రంగాలతో సహా సహకారంపై భారత్ మరియు ఈయూ చర్చించాయి.

ప్రాదేశిక సమగ్రత మరియు సార్వభౌమత్వం, ప్రజాస్వామ్యం, న్యాయ పాలన, నేవిగేషన్ మరియు నిర్దేశిత ప్రాంతం మీదుగా విమానయాన (ఓవర్‌ఫ్లైట్) స్వేచ్ఛ, అడ్డంకులు లేని చట్టబద్ధమైన వాణిజ్యం, అలాగే అంతర్జాతీయ చట్టాలు, ముఖ్యంగా సముద్ర చట్టాలపై ఐక్యరాజ్యసమితి ఒడంబడిక (యూఎన్‌సీఎల్ఓఎస్)కు అనుగుణంగా వివాదాల శాంతియుత పరిష్కారాన్ని గౌరవించడం ఆధారంగా, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో స్వేచ్ఛాయుత, బహిరంగ, సమ్మిళిత మరియు నిబంధనల ఆధారిత సముద్ర క్రమానికి భారత్ మరియు ఈయూ కట్టుబడి ఉన్నాయి.

ఈ సమావేశానికి భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలోని నిరాయుధీకరణ మరియు అంతర్జాతీయ భద్రతా వ్యవహారాల విభాగం జాయింట్ సెక్రటరీ శ్రీ సందీప్ ఆర్య, అలాగే యూరోపియన్ విదేశీ యాక్షన్ సర్వీస్‌లోని భద్రత మరియ రక్షణ పాలసీ డైరెక్టర్ Ms జోనాక్ బాల్‌ఫూర్ట్ సహ సారథ్యం వహించారు.

**న్యూఢిల్లీ**
**ఫిబ్రవరి 01, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.